# మరో శ్రవణుడు

హిందీ మూలం: ఎమ్. క్యూ. ఖాన్

అనువాదం: శ్రీధర శ్రీరామకృష్ణ

దశరధ మహారాజు శరఘాతానికి శ్రవణకుమారుడుబలయిపోయాడన్న వార్త దేశమంతా దావానం లాగా వ్యాపించింది. అతని కార్యదీక్షకు, తల్లిదండ్రుల పట్ల అతనికున్న వినయవిధేయతలకు దేశప్రజలంతా పొగడ్తల వర్షం కురిపించారు. అతని అకాల మరణానికి అందరూ చింతించారు. దశరథ మహారాజు కూడా పశ్చాత్తాప పడ్డాడు. కానీ ఏం లాభం! శ్రవణుకుమారుడు చనిపోయాడు. అతని పేరు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

అతను చనిపోయిన తొలిదినాల్లోనే మరొకతను ఓ మారుమూల గ్రామంలో శ్రవణుకుమారుడనే పేరుగల మరొకతను ఉండేవాడు. అతని తల్లిదండ్రులూ అంధులే. వృద్ధులు కూడా. అతనికి పెళ్ళయింది. నలుగురు పిల్లలు కూడా. వాళ్లతో బాటు విధవరాలైన అతని అక్క, ఆమె సంతానం అతనితో బాటే ఉంటుండేవారు. అందరి బాధ్యతా నెత్తినవేసుకుని వాళ్లందర్నీ పోషిస్తూ వచ్చేవాడతను. వాళ్లందరినీ సుఖపెట్టాలని తన శాయశక్తులా ప్రయత్నించేవాడు. ఈ ప్రయత్నంలో అతనికి బట్టతలయిపోయింది. బుగ్గలు లోపలికి పోయి, కళ్ళకింద నల్లని చారలు ఏర్పడ్డాయి. బాధ్యతల భారంతో బతుకు బండిని ఈడ్చుకు వస్తున్నాడు. అతనెప్పుడూ తన వాళ్ళెవరినీ పల్లెత్తు మాట అనలేదు.

కాలక్రమంలో కొన్నాళ్ళు గడిచిన తర్వాత, శ్రవణకుమారుని మరణవార్త ఆ ఊరికి వ్యాపించింది. అతని మృతికి అంతా సంతాపం వెలిబుచ్చారు.

'కొడుకంటే అలా ఉండాలి! ఎలాంటి కొడుకతను! తల్లిదండ్రుల అతి చిన్న కోరిక తీర్చేప్రయత్నంలో ప్రాణ త్యాగం చేసాడు. అలాంటి పుత్రరత్నాన్ని కన్న అతని తల్లిదండ్రులు ఎంత అదృష్టవంతులో కదా!' ఈ శ్రవణ కుమారుని తల్లిదండ్రులు, భార్య, అక్క అంతా వేనోళ్ల, ఆ శ్రవణకుమారుణ్ణి పొగిడారు. మొదట్లో వాటిని పెద్దగా పట్టించుకోలేదతను. కానీ ప్రతీరోజూ తన ముందు వాళ్ళు చనిపోయిన శ్రవణ కుమారుణ్ణి పొగడటం చూసి, వాళ్లు తన నుంచి ఇంకా ఏదో ఆశిస్తున్నట్టు అర్థం చేసుకున్నాడు. చనిపోయిన శ్రవణకుమారునితో తనను పోల్చుకున్నాడు. తన వాళ్లు తన నుండి ఇంకా ఏం ఆశిస్తున్నట్టు! ఆ శ్రవణకుమారుడు కర్తవ్య నిర్వహణలో మృత్యువు కౌగిట్లోకి చేరాడు. నిజమే! అయితే తనూ చీకటి పడేదాకా కష్టపడుతున్నాడు. తన వాళ్ళ కోసం తను పని చేసే యజమాని దగ్గర తిట్లు తింటూ అవమానాలను భరిస్తున్నాడు. రెక్కలు ముక్కలయ్యేలా పనిచేస్తున్నాడు. అయినప్పటికీ తన వాళ్ళకి సంతృప్తి కలగటం లేదే! అతనికి నిజంగా బాధనిపించింది. కోపం కూడా వచ్చింది. ఒక రోజు కోపం నిగ్రహించుకోలేక తన వాళ్ళను నిలదీసాడు. 'మీరు నా నుంచి ఇంకేం ఆశిస్తున్నారో చెప్పండి. మీ కోసం యంత్రంలా పనిచేస్తున్నాను. చూడండి. నా చేతులకు కాయలు కూడా కాసాయి. మిమ్మల్ని సుఖపెట్టాలని నా శక్తినంతా ధారపోసి, డబ్బు సంపాదిస్తున్నాను. అయినా మీకు తృప్తి కలగటం లేదు. మీ మాటలు వినీ వినీ నాలో సహనం చచ్చిపోయింది. మిమ్మల్ని సుఖపెట్టటానికి నా జీవితాన్ని అంచెలంచెలుగా అంకితం చేస్తున్నాను. ఇంత కన్నా నేనేం చెయ్యాలో చెప్పండి'

అతని మాటలు విన్న అతని తల్లిదండ్రులకి, భార్యకి, అక్కకి విపరీతమైన కోపం వచ్చింది.

మొదట అతని తండ్రి అన్నాడు 'నీ గురించి నువ్వేమనుకుంటున్నావో ముందు చెప్పురా! నాకో పిడికెడు మెతుకులు, కాస్త బట్టా పారేసి నాకు స్వర్గ సుఖాలు సమకూరుస్తున్నానుకుంటున్నావేమో! నువ్వు నాకు చేసేదేమి ఉత్తి పుణ్యానికి చేయటం లేదు. అది నీ బాధ్యత, ధర్మం. నిన్ను ఇరవై అయిదేళ్ళు పోషించాను. సంరక్షించాను. నీకు పెళ్ళి చేసాను. ఈ మాత్రం ఓ కుక్కకి చేసున్నా అది నీ కన్నా ఎక్కువ విశ్వాసం చూపించుండేది. నీ జీవితాన్ని నా కర్పించో, త్యాగం చేసో నా ఋణం తీర్చుకుంటానని

గొప్పలు పోతున్నావే! అసలు నీ జీవితం కూడా నేను నీకు ప్రసాదించినదేనన్న సంగతి నీకు తెలుసా! అది నేను నీ దగ్గర దాచి ఉంచిన స్థిరాస్థిలాంటిది. నువ్వు నీ జీవితాన్ని నా కర్పించినా అదేం గొప్ప విషయమనిపించుకోదు.'

'నేను రక్తమాంసాలు ధారపోసి, నవమాసాలు మోసి కనిపెంచిన నువ్వు ఇలా పాములా తయారవుతావని నేను కలలో కూడా అనుకోలేదు. నీ ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో నా ఊపిరులు కలిసున్నాయని మర్చిపోకు. నేను నీకు తాగించిన చనుబాలు నీ నరాల్లో రక్తంలా ప్రసరిస్తున్నాయని గుర్తుంచుకో. దానికి ప్రతిగా నువ్వు నాకేమిస్తున్నావు! ఒక ఆయాలాగా నీ పిల్లల్ని చూసుకుంటున్నాను. నీ భార్యకు ప్రతీ పనిలోనూ సాయపడుతున్నాను. కట్టుబానిసలా నీ ఇంటిలో పడున్నాను. నువ్వు నాకు పూటకింత ముద్ద పడేస్తున్నావు! నువ్వు పెట్టే తిండి గురించి కూడా నేనెప్పుడు పల్లెత్తు మాటన్లేదు. నువ్వేం పెట్టినా ఓ జంతువు మింగినట్టు మింగుతున్నాను. నువ్వు నా కొడుకుగా ఉండటానికి అనర్హుడివి. నువ్వు మానవ రూపంలో ఉన్న రాక్షసుడివి'. అతని తల్లి చీర కొంగుతో కళ్లు తుడుచుకుంటూ అంది కోపమిళితమైన స్వరంతో.

ఆ తర్వాత అతని భార్య మొదలెట్టింది. 'ఎలాంటి దరిద్రపు ముహూర్తంలో మీ చేత మూడుముళ్ళు వేయించుకున్నానో! వాళ్ళ కుటుంబం మంచి స్థోమతగలది. నీకు పంచభక్ష్య పరమాన్నాలూ తినిపిస్తారు. సుఖంగా ఉంటావు అని మా నాన్న చెబ్తే కామోసనుకున్నాను. మిమ్మల్ని కట్టుకున్నాక నా మనసుకు నచ్చిన తిండి తినలేదు. ఇష్టపడ్డ బట్టా కట్టలేదు. దానికి తోడు అత్తమామలు, ఆ ఏధవ ఆడబడుచు నా



ప్రాణానికి. ఈ నరకాన్నించి విముక్తి ప్రసాదించమని భగవంతుడ్ని కోరుకుం టున్నాను.

ఆమె ఏడుస్తూ వంటింట్లోకి వెళ్ళి పోయింది.

'మీ అందరి కళ్లకూ కంటకం అయిపోయాన్నేను. ఇలాంటి దురదృష్టం భగవంతుడు పగవాళ్లకైన కలిగించకూడగు. మా తమ్ముడు నన్ను ఆదరిస్తాడనీ, నాకింకేం బెంగలేదనీ ఇన్నాళ్లు అనుకుంటూ వచ్చాను. కానీ నేను, నా పిల్లలు తింటున్న మెతుకులు నువ్వు లెక్కపెట్టుకుం టున్నావని ఊహించలేకపోయాను. అలాంచి తిండి పెడితేనేం! మమ్మల్ని పస్తులు పడుకోబెడితేనేం! రెండూ ఒకటే. నా పిల్లల్ని ఏ అనాధాశ్రమంలోనో పడేసి, నా బాధ్యత. చెప్పండి నన్నేం చెయ్య మంటారు? అర్ధింపుగా అడిగాడతను.

అతను పశ్చాత్తాపపడటం గమ నించి వాళ్లు కాస్త మెత్తబడ్డారు. తృప్తిగా శ్వాస పీల్చుకున్నారు.

అతని తండ్రి చిన్నగా దగ్గి గొంతు సవరించుకొని నెమ్మదిగా అన్నాడు 'బాబూ! మమ్మల్ని తప్పుగా అర్ధం చేసుకోకురా! మేమూ వృద్ధులమైపోయాం. మాకు కంటి చూపు, వినికిడి శక్తి తగ్గిపోయాయి. ఈ వృద్ధాప్యంలో బుద్ధి కూడా మందగిం చిపోతుంది నాన్నా! నీ శక్తికి మించి మాకు సేవచేస్తున్నావని మాకు తెల్సు. నువ్వు మా చివరి కోరిక తీరిస్తే, మా ఆత్మలు కాస్త శాంతిస్తాయిరా! ఒక్కసారి మమ్మల్ని పుణ్యక్షేత్రమైన కాశీకి తీసుకువెళ్ళి కాశీ

**'నేను రక్తమాంసాలు ధారపోసి, నవమాసాలు మోసి కనిపెంచిన నువ్వు ఇలా పాములా తయారవుతావని నేను కలలో కూడా అనుకోలేదు. నీ ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో నా ఊపిరులు కలిసున్నాయని మర్చిపోకు. నేను నీకు తాగించిన చనుబాలు నీ నరాల్లో రక్తంలా ప్రసరిస్తున్నాయని గుర్తుంచుకో.**

విశ్వనాధుని, విశాలాక్షిని దర్శనం చెయించి, గంగా జలంతో స్నానం చేయించి మా పాపాలు ప్రక్షాళనం అయ్యేట్టు నిశ్చింతగా మా ఆఖరి ప్రయాణానికి సన్నద్ధు లమవుతాం.'

అతని తల్లి కన్నీళ్లు తుడుచు కుంటూ అందుకుంది 'అవును నాయనా! అదే మా ఆఖరి కోరిక. అది తీరకపోతే మేం చనిపోయినా మా ఆత్మలు ఇక్కడే తిరుగుతూ ఉంటాయి.'

' మీతో బాటు నేనూ వస్తాను. మీరంతా లేకుండా నాకు ఒక్క నిమిషం తోచదు. ఈ ఇంట్లో మీరు లేకపోతే నాకుండ బుద్ధి కాదు. అదీగాక మీతో వస్తే మీ అమ్మా నాన్నలకు మీకు సేవచేసే అవకాశం నాకు లభిస్తుంది' గొంతులో కాస్త మాధుర్యాన్ని పలికిస్తూ అంది అతని భార్య.

'ఏంటో! ఇవాళ నేను వివేకాన్ని కోల్పోయి, నోటికొచ్చినట్టు మాట్లాడాను. నన్ను క్షమించి, మీరు కాశీకి వెళ్ళేటప్పుడు నన్ను కూడా మీతో బాటు తీసుకెళ్లండి. మీ పిల్లల్ని చూడటానికి పనికొస్తాను. మరో జన్మంటూ ఉంటే మళ్ళీ ఇలాంటి దురదృష్టం కలుగకుండా చూడమని ఆ కాశీ విశ్వనాధుని కోరుకుంటాను' అంది అతని అక్క క్షమార్పణ కోరుకుంటూ.

వాళ్లు మాట్లాడిందంతా అతను మౌనంగా విన్నాడు. వాళ్లందర్నీ తీసుకుని కాశీకి వెళ్లటమంటే అంత తేలికైన పని కాదని తెల్సు. ఎన్నో ఇబ్బందులు ఎదురౌతాయి. దారి మధ్యలో నదులు, జలపాతాలు, పర్వతాలు, ఎడారులు, అడవులు, తుఫానులు లాంటివి ఎన్నో ఎదురువుతాయి. దొంగల, దారిదోపిడి ముఠాల భయం సరేసరి. ఆకలి దప్పులు తీర్చుకోవటం కూడా ఒక సమస్యే.

నేనెక్కడైనా నాలుగిళ్ళల్లో పాచిపని చేసుకున్నా నాకింత బెంగ ఉండకపోను. నీ తమ్ముడ్ని, నాన్ననీ లోకులు అవహేళన చేస్తారని, నా కుటుంబ మర్యాద నిల బెట్టటానికి నేనిక్కడికి వచ్చాను గానీ నా బతుకు నేను బతకలేక కాదు. నేను నీ కింత బరువుగా అనిపిస్తే, నా పిల్లల్ని తీసుకుని నేనెక్కడికైనా వెళ్ళిపోతాను.! ముక్కు ఎగపీలుస్తూ అంది అతని అక్క.

వాళ్ల మాటలన్నీ విని అతనికి చాలా బాధనిపించింది.

'దయ చేసి నా మాటల్ని వేరేగా అర్ధం చేసుకోకండి. నా మూలంగా మీకు ఏ లోపం జరుగుతుందో చెప్తే, సరిదిదు కుందామన్న ఉద్దేశ్యంతో అడిగాను. మీరంతా నా మీద కోప్పడితే నేనేం కాను! మీకు ఏం కావాలో చెబితే, మిమ్మల్ని సుఖపెట్టటానికి, మీ కోరికలు తీర్చటా నికి నేను శాయశక్తులా ప్రయతంచేస్తాను. మిమ్మల్నందరినీ కాదని నేను మాత్రం సుఖంగా బతగ్గలనా! మిమ్మల్ని సుఖపెట్టం

అందుకని వాళ్ళని ఆ ఆలోచన విరమించు కోమని నచ్చచెప్పి చూసాడు. కానీ వాళ్లు పట్టిన పట్టు వదలలేదు. చిట్టచివరికి అతను వాళ్ళందరినీ తీసుకుని కాశీ ప్రయాణం చేయటానికి సన్నాహాలు మొదలెట్టాడు. ఆ శ్రవణకుమారునికి తల్లీదండ్రే గనుక వాళ్ళని కావడిలో అటొకళ్ళని, ఇటొకళ్ళని కూర్చోబెట్టుకుని తీసుకెళ్ళటానికి వీలయింది. కానీ ఈ శ్రవణకుమారునికి అలా కాదే తల్లిదండ్రులతో బాటు భార్య, పిల్లలు, అక్క పిల్లలు. ఇంతమందినీ ఒక కావడిలో కూర్చో బెట్టుకుని, మోసుకుని తీసుకువెళ్ళటం సాధ్యం కాదు. అందుచేత అతను చెక్కలతో రెండు చక్రాలబండి తయారు చేశాడు. దారిలో తిండానికి ఆహారం సమకూర్చుకుని, వాళ్ళందిరినీ ఆ బండిలో కూర్చోబెట్టాడు. బండి ముందు భాగానికి ఓ బలమైన తాడు బిగించి, దాని రెండో చివరను తన నడుముకు తగిలించుకున్నాడు. అతని తల్లిదండ్రులు నవ్వుతూ ఆశీస్సులందిస్తుండగా, అతని

భార్య ప్రేమతో ప్రోత్సాహ వచనాలు పలుకుతుండగా, అతని అక్క తమ్ముడి ధైర్యానికి, కార్యదీక్షకు జోహార్లు పలుకుతుండగా, పిల్లలు కేరింతలు కొడుతుండగా బండి కాశీ ప్రయాణానికి ముందుకు కదిలింది.

అతని తల్లిదండ్రులు, భార్య, అక్క కాశీకి వెళ్లి పవిత్ర గంగా జలాలలో స్నానమాడబోతున్నామని తలమునకలైపోతున్నారు. గానీ శ్రవణకుమారుని స్థితి చాలా దయనీయంగా ఉంది. అతని నడుముపై, చేతులపై పాములు చుట్టుకున్నట్టుగా నల్లని చారలు ఏర్పడ్డాయి. అతని కాళ్లపాదాలు బొబ్బలెక్కాయి. కొన్ని చితికి పుండ్లు కూడా ఏర్పడ్డాయి. అతని తలాగడ్డమూ ఏకమై అతని ముఖాన్ని చాలావరకు కప్పేసాయి. లోతుకుపోయిన అతని కళ్లు దట్టమైన అడవిలో వెలుగుతున్న రెండు కొవ్వొత్తి మొనల్లా అనిపించాయి. అతని శరీరమంతా గాయాలతో, పుండ్లతో నిండిపోయింది. మొత్తానికి వాళ్లు సరయూనది తీరానికి చేరుకున్నారు. ఆ శ్రవణకుమారుడు అతని తల్లిదండ్రుల దప్పిక తీర్చటానికని, వాళ్లని మర్రిచెట్టు నీడనవదలి నీళ్లు తేవడానికి వెళ్లి దశరథమహారాజు శరఘాతంతో ప్రాణాలి కోల్పోయిన స్థలం అది.

రాత్రి సమయం.

'ఎక్కడున్నాం నాయనా మనం!' అడిగాడు ఈ శ్రవణకుమారుని తండ్రి.

'సరయూ నది తీరాన' అన్నాడతను నుదుటికి పట్టిన స్వేదాన్ని తుడుచుకుంటూ.

'దేవుడు నిన్ను చల్లగా చూడాలి బాబు! అయితే మనం అదే మర్రి చెట్టు నీడన ఉన్నామనుకుంటాను కదూ!

'అవును సరిగ్గా అదే స్థలంలో' బదులిచ్చాడతను.

'అయితే ఈ మర్రిచెట్టు కింద మేం కూడా ఓ నిమిషం పాటు విశ్రాంతి తీసుకుంటాం నాయనా! మాకు దాహం అవుతుంది. ఆ తాబేటికాయ తీసుకువెళ్లి ఆ సరయూనది పవిత్ర జలాన్ని తీసుకురా బాబూ! మా గొంతులు తడుపుకుని దాహం తీర్చుకుంటాం. చనిపోయిన ఆ శ్రవణకుమారుడు కూడా ఇలాగే నీళ్లు తీసుకునిరావటానికి ప్రయత్నించలేదూ! అన్నాడతని తండ్రి.

'పాపం! ఆ శ్రవణకుమారుని తల్లిదండ్రులు దాహం తీర్చుకోకుండానే ప్రాణాలు వదిలారు. కానీ మేం తప్పక ఆ పవిత్ర జలంతో దాహం తీర్చుకుంటాం. మేం చాలా అదృష్టవంతులం'మురిసిపోతూ అంది అతని తల్లి.

అతని భార్య అతనికి తాబేటికాయ అందించింది.

అతను తాబేటికాయ తీసుకుని ముందుకుసాగాడు.

చుట్టూతా చిక్కని చీకటి. పక్షులు కిలకిలరావాలు మినహాయిస్తే, ఆ ప్రదేశం చాలా నిశ్శబ్దంగా ఉంది.

సరయూనదిని సమీపిస్తుంటే అతని బుర్రలో ఓ ఆలోచన తళుక్కున మెరిసింది. అతని పెదాలపై జీవంలేని చిరునవ్వొకటి కదలాడింది.

'ఒకవేళ దశరథమహారాజు ఈ సమయంలో వేటకై వచ్చి, ఆ శ్రవణకుమారుణ్ణి బాణంతో చంపినట్టు తననూ చంపేస్తే, ఈ ఐహిక బాధలన్నింటినుంచీ తనకు విముక్తిలభిస్తుంది. సరిగ్గా ఒకే ఒక్క బాణంతో తన జీవితం పరిసమాప్తమవుతుంది' అదీ అతని ఆలోచన.

నదిని చేరుకున్నాడు.

నీటి అలల్లో చంద్రుని ప్రతిబింబం కదలాడుతోంది. నదికి రెండువైపులా సరుగుడు చెట్లు వరుసగా ఉన్నాయి. శ్రవణకుమారుడు చుట్టూతా చూసి, ఒక క్షణం తర్వాత తను తెచ్చిన తాబేటి కాయలోకి నీళ్ళు వెళ్తుంటే వింతైన శబ్దం వచ్చింది. సరిగ్గా అలాంటి శబ్దం వినే ఏనుగు నీళ్లు తాగుతుందని దశరథమహారాజు భ్రమపడింది. అతని గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. బాణం వస్తుందని ఎదురుచూడసాగాడు. తాబేటి కాయ నిండిపోయిండి. కానీ బాణం జాడ ఏదీ! రాలేదే! అతని హృదయం నిరాశతో నిండిపోయింది. నదీ తీరానికి ఇరువైపులా ఉన్న సరుగుడు చెట్ల వైపు ఓ నిముషం ఆశగా చూసి, తాబేటి కాయను భుజంపైన ఉంచుకున్నాడు. కానీ బాణం ఏదీ! అతని ఆశ మళ్లీ నిరాశే అయ్యింది. దశరథ మహారాజు ప్రయోగించిన బాణం వచ్చి తన ప్రాణాలు తీస్తుందన్న అతని ఆశ ఫలించలేదు. ఓ నిట్టూర్పు విడిచి, తడబడుతున్న అడుగులతో, ఆ తాబేటి కాయను మోసుకుంటూ, ఆ మర్రి చెట్టును చేరుకున్నాడు.

అతని కోసం ఎదురుచూస్తున్న అతని తల్లిదండ్రులు, భార్య, అక్క, పిల్లలు అందరి మొహాలూ సంతోషంతో వికసించాయి. ●

## వాక్‌హూమ్స్

వొంటినిండా గంగ
కరుగుతున్న కండ
కళ్లలో చిన్ని ఆశ
అదే శ్రామికుడి చిరునామా!

పిడికెడు దూది తెల్లదనాన్ని
నీ గాయాల రసితో తడిపావు
నిన్నటి కన్నె ముత్తైదువుని నేడు
వెలయాలిగా నామకరణం చేశావు.

ఇక్కడి నీళ్లు ఇక్కడి నేల
ఇక్కడి విత్తు ఇక్కడి పంట
ఇక్కడి ఆకలి యిక్కడే వుంది
త్రేన్పు మాత్రం విదేశాలు కొన్నాయి!

---- *ఏటూరి నాగేంద్రరావ్*